సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
సోమవారం, సెప్టెంబర్ 02, 2024

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342







భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు ఆయా శాఖల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

- తెలంగాణ ప్రభ (సిరిసిల్ల)

# అధికారులు అందుబాటులో ఉండాలి

- స్థానిక అధికారులు, సిబ్బందిని వినియోగించి సహాయక చర్యలు చేపట్టాలి
- ప్రాజెక్టులు, చెరువులపై నిఘా ఉంచాలి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలి
- భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం నుంచి వీసీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

2 లో..

## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా భారీ వర్షాల నేపథ్యంలో హెల్ప్ లైన్ నెంబర్ 9398684240**

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : భారత వాతావరణ శాఖ నివేదిక నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోలర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి పారుదల శాఖ, రోడ్లు, భవనాలు శాఖ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, అలాగే మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు స్థానికంగా అందుబాటులో ఉండాలని, కల్వర్టులు, రోడ్ల పరిస్థితిని కనిపెట్టుకుంటూ ఉండాలని మానేరు నది పరివాహక ప్రాంతం, చెరువులు, జలాశయాల నీటి మట్టాలను పర్యవేక్షిస్తూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు శిథిలమైన ఇండ్లు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.



## అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య శాఖ అధికారి ఎం వసంతరావు

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్న పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ఏం వసంతరావు అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లాలోని కొదురుపాక, చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రవర్తన ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్ర పాటిస్తూ వైద్య అధికారులు ఇచ్చిన సూచనలు పాటించాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లు వివరాలు ఎప్పటికప్పడు అధికారులకు నివేదించాలని అన్నారు. లేనిపక్షంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## దహన సంస్కారాలకు

# రూ.101

### మున్సిపల్ తీర్మానం పట్ల హర్షం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** దహన సంస్కారాలకు రూ.101 చేయడం పట్ల సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో నూట ఒక్క రూపాయలకే దహన సంస్కరాల రుసుము చెల్లించేలా తీర్మానం చేయడం పట్ల సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి ద్వారా వర్షం వ్యక్తం వ్యక్త చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. నిరుపేద కుటుంబాలకు తీర్మానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కుసుమ గణేష్, చిప్ప దేవదాస్, భోగ రాజయ్య, చీకోటి అనిల్ తదిత రులు పాల్గొన్నారు.



## దోమలేడ్గి కొల్లూరు రాకపోకలు బంద్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని దోమలేడ్గి వయా కొల్లూరు గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి నిర్మాణం వద్ద తాత్కాలిక డైవర్షన్ రోడ్డు పై నుండి నీటి ప్రవాహం పారుతున్నందున రెండు ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డంగా పెట్టి రెండు గ్రామాల ప్రజల రాకపోకలను నిలిపివేయడం జరిగిందని తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. రెండు గ్రామాల ప్రజలు అత్యవసర పని ఉన్నచో వేరే దారిగుండా వెళ్లాలని సూచించారు.



## రైతుల వివరాల సేకరణ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని రేషన్ కార్డులు లేని రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల సర్వే వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తూ, పోతంగల్ మండ లంలోని హంగర్గ ఫారంలో రేషన్ కార్డులు లేని రైతుల కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక మంలో ఏఈఓలు శంకర్, సుప్రియ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి

### భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం నుంచి వీసీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు ఆయా శాఖల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

**మంత్రుల సమీక్ష..**

భారీ వర్షాల నేపథ్యంలో చేపడుతున్న సహాయక చర్యలు, ముందస్తు ఏర్పాట్లపై ఖమ్మం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆయా జిల్లాల్లో నమోదైన వర్షపాతం, ప్రాజెక్టులు, చెరువులు నీటిమట్టంపై ఆరా తీశారు. ప్రాజెక్టుల్లోకి ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో ఎన్ని క్యూసెక్కులు అని అడిగి తెలుసుకున్నారు. వర్షం, వరద ను ఎప్పటి



కప్పుడు అంచనా వేస్తూ సహాయక చర్యలు చేపట్టా లని సూచించారు.

**గ్రామాల్లో చాటింపు..**

వర్షం నేపథ్యంలో అన్ని గ్రామాల్లో చాటింపు వేయిం చాలని, జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దని, ప్రజలు బయటికి వెళ్లకూడదని సూచించారు. వరదల కారణంగా రోడ్స్, వంతెనలపై నుంచి వెళ్లకుండా పోలీసులు భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతాల వాసులకు అన్ని సేవలు అందాలని, ఎవరైనా గర్భిణులు ఉంటే వైద్యం అందించాలని ఆదే శించారు. మహబూబాబాద్ జిల్లాలో రైల్వే పట్టాలు పాడైన చోట ప్రయాణికులకు భోజనాలు, వసతి కల్పించాలని పేర్కొన్నారు. కలెక్టర్, సీపీ, ఎస్పీ, ఇతర అధికారులు వివిధ ప్రదేశాలకు వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశించారు. అప్రమ త్తంగా ఉంటూ సేవలు అందిస్తున్న అధికారులందరికి అభినందనలు తెలిపారు. వర్షాన్ని అంచనా వేస్తూ విద్యాలయాలకు సెలవులు ప్రకటించాలని, స్థానిక బెటాలియన్, స్థానిక అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. మరో 48 గంటలు అప్రమత్తంగా ఉంటూ సేవలు అందించా లని సూచించారు. కరెంటు కోతలు లేకుండా చూసు కోవాలని ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించా లని, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీపీఓ వీర బుచ్చయ్య, ఏఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### బతుకమ్మ బకాయిల విడుదలకు కృషిచేసిన

# కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు

### మహేందర్ రెడ్డిని సత్కరించిన వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయకులు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలు బతుకమ్మ బకాయిల విడుదలకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్‌రెడ్డికి వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయ కులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కేకే మహేందర్ రెడ్డి కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బకాయిలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి కార్మి కుల పారిశ్రామికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రూ.150 కోట్లు అందించాలని తెలిపారు. బకాయిల విడుదల కోసం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకొని కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయకులు తాటిపాముల దామోదర్, పాలిస్టర్ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు ఆడెపు భాస్కర్, అంకారపు రవి, బండారి అశోక్, వెల్దండి దేవదాస్, బూట్ల నవీన్ పాల్గొన్నారు.

### శ్రీఅభయ బసవేశ్వర ఆలయంలో

# భస్మాభిషేకం ప్రత్యేక పూజలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మాస శివరాత్రి పురస్కరించుకొని కోటగిరి మండలకేంద్రంలోని పోచారం కాలనీలో గల 'శ్రీ అభయ బస్వేశ్వరాల యం'లో రెండవసారి భస్మాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. గత వారం రోజుల క్రితం ఆలయంలో ప్రారంభమైన ప్రథమ అఖండ శివనామ సప్తాహా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ అఖండ శివనామ సప్తాహా కార్యక్రమం పోచారం కాలనీలో నిర్వహిం చేందుకు ఎంతగానో ప్రోత్సహించి తోడ్పాటునందించి విజయవంతం చేసి నందుకు నాగభూషణం అప్ప-దామరంచ, మల్లాపూర్ మల్లికార్జున్ పటేల్-పోతంగల్ ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆలయ పూజారి రాజ్ కుమార్ అప్ప ఆధ్వర్యంలో మల్లిఖార్జున్ పటేల్ కు టుంబీకుల చేతులమీదుగా గర్భగుడిలోని శ్రీ అభయ బస్వేశ్వ రునికి భస్మాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం మాస శివరాత్రి ఉపాసకులకు కమిటీ ఆధ్వర్యంలో మహా ప్రసాదం వితరణ చేయడం జరిగింది.



# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధి లోని కొత్తపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గౌస్ బదిలీపై రాంపూర్ వెళ్లడంతో కోటగిరి రైతు వేదిక కార్యాలయంలో జిల్లా సేవాలాల్ సేన కమిటీ అధ్యక్షులు సీతారాం నాయక్ ఆధ్వర్యంలో దేవునిగుట్ట రైతులు ఘనంగా సన్మానించారు.



సీతారాం నాయక్ మాట్లాడుతూ.. ఆయన సేవలు మరువలేమని కొనియాడారు. ఆయన రైతులకు చేసిన మేలు మర్చిపోలేమని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా రైతులకు అందించడంలో ఆయన వంతు కృషి చేశారని కొనియాడారు. ఆయనకు ఎల్లవేళలా మర్చిపోలేమని అన్నారు. ఆయన ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రవి నాయక్, కోటగిరి మండల అధ్యక్షుడు తారా సింగ్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రవి నాయక్, రమేష్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, జై రామ్ నాయక్, వడిత్య రామ్ కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతేనే బయటికి రావాలి

- భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ
- అధికారులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలి



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** జిల్లాలో శనివారం రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం సిరిసిల్ల పట్టణం పాతబస్టాండ్, వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామంలోని బ్రిడ్జి వద్ద నక్కవాగు వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పోలీస్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్ కమాన్ వద్ద నిలిచి ఉన్న వరద నీటిని పరిశీలించి, వరద రోడ్డుపైకి రాకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై కలెక్టర్ మున్సిపల్ అధికారులను అడిగి ఆరా తీశారు. వరద నీరు నిల్వకుండా ఏ విధమైన చర్యలు చేపట్టవచ్చో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామంలో బ్రిడ్జి వద్ద నక్కవాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రయాణికులు వాగు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇండ్ల నుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగుల వరద ప్రవాహాలను అధికారులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని ఆదేశించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట రవాణా జరగకుండా బారికేడింగ్ చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఆస్తి, పంట నష్టాలు, తదితర వివరాలను యంత్రాంగానికి తెలపడం కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. వివరాలను తెలియజేయడానికి కంట్రోల్ రూమ్ నంబర్ 9398684240 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ షరీఫ్ మోహియొద్దీన్, ఈఈ ప్రసాద్, తదితరులు ఉన్నారు.







## మృతురాలు కుటుంబానికి పరామర్శ



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కామారెడ్డి జిల్లా నసుల్లాబాద్ మండలం లోని నాచుపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు గైని పోశెట్టి కూతురు స్వాతి కరెంట్ షాక్ తో మృతి చెందింది. వారి కుటుంబాన్ని బీఎస్పీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ నీరడి ఈశ్వర్ న్యాయవాది పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాన్ని మనోధైర్యాన్ని కల్పిస్తూ ఎల్లవేళలా బి.ఎస్.పి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట బాన్సువాడ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ దాసరి శ్యామ్, కాంబ్లే గౌతం, బి.ఎస్.పి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి స్వగృహంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రమాద శాత్తూ మరణించిన వారికి ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న వారికి సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకోవడంతో చెక్కులు మంజూరు కావడం జరిగిందన్నారు. వారు పోతంగల్ లబ్ధిదారులు చంద్రకళ, సుమలత, అస్గరి బేగం(3 ), హంగర్గ ఫారం లబ్ధిదారులు కరిష్మా ,దిలీప్ కుమార్ (2) , కోటగిరి మండలం రాంపూర్( 1 ), వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. వీరందరికి కలిపి మొత్తం 2లక్షల 81 వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ తెలిపారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... సీఎంకు,శాసన సభ్యులకు,రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కు చెక్కులు పొందిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్, మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, మాణిక్యప్ప, ప్రకాష్,ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగేశం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు బయటకి రావొద్దు

**శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి**



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అనంతరం పోచారం మాట్లాడుతూ....భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దన్నారు. కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి పోచారం,ఘనపూర్ ల నుండి ఇన్ ఫ్లో వస్తున్నందున మంజీరా నది పరివాహక ప్రాంతం వాళ్ళు అప్రమత్తంగా ఉండాలని పాత్రికేయులతో తెలిపారు.

## పోతంగల్‌లో అక్కు ప్రెషర్ వైద్య శిబిరం ముగింపు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని షాదీఖానా కార్యాలయంలో లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు గంధపు రాజు సహకారంతో పోతంగల్ మండల కేంద్రంలోని ప్రజలకు చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఆక్కు ప్రెషర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా వైద్యులకు గంధపురాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలోని శిబిరాన్ని నిర్వహించడంతో గ్రామస్తులకు ప్రజలకు పలు వ్యాధుల నుండి విముక్తి కలిగిందని అన్నారు. గ్రామస్తులకు పలు వ్యాధులు నయం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మరల అవసరమున్నచో వైద్య శిబిరాన్ని గ్రామస్తుల మేరకు ఏర్పాటు చేసి వాళ్ళ పలు రకాల వ్యాధులకు న్యాయం చేయటానికి సహకరిస్తానని పాత్రికేయులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఫుల్ కంటి సాయిలు కాంగ్రెస్ నాయకులు ధనరాజ్ తజముల్, మహమూద్, మన్సూర్,ఖలేక్,అజ్డాని దేశాయి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే తప్ప బయటకు వెళ్ళొద్దని ఆమె అన్నారు గ్రామాలలో తడిసిన కరెంటు స్తంభాలకు అదేవిధంగా చెరువుకుంటలకు దూరంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని మన తెలిపారు. పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్త పాటించాలని అన్నారు గాలి దుమారం వర్షం వలన పెరిగిన విద్యుత్ వైర్లను ముట్టుకో రాదని డ్రైనేజీ ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు.

# ఐపీఎస్‌కు ఘనంగా సన్మానం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రాజన్న సిరిసిల్లలో గోర్ బంజారా ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా భూక్య రామ్ రెడ్డి నాయక్ ఐపీఎస్ గారు పాల్గొన్నారు. వారికి గజమాలతో సత్కరించిన గోర్ షిక్వాడీ టీచర్ రాష్ట్ర వెల్ఫర్ అసోసియేషన్ సంఘం, హనుమాన్ పరివార్, డాక్టర్ అసోసియేషన్ తేజస్విని ఎర్త్ మూవర్స్, ఆర్టీసీ అసోసియేషన్ టీచర్ అసోసియేషన్ గోర్ బంజారా పూజారుల సంఘం గోరు సేన, స్థానిక బంజారా కౌన్సిలర్ రెడ్డి నాయక్, ఎంపీటీసీ సర్పంచులు బంజారా నాయకులు విద్యార్థులు మహిళా నాయకురాలు వందల మంది బంజర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు బాల్యం నుండి పడ్డ కష్టం శ్రమ వారి చదువు ఉద్యోగం అప్పుడు గ్రామాలలో ఉన్న నిర్బంధం వారు పడ్డ కష్టం, ఎస్సై నుండి ఐపీఎస్ వరకు కొనసాగిన వారి ప్రస్థానం గూర్చి ఒక్కొక్కరు కొనియాడారు. అలాంటి తపన కష్టించే గుణం వారి ఔదార్యం వారు చేసిన సేవలు ఒక్కొక్కటి చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో వారు సాధించిన మెడల్స్ గూర్చి ప్రతి ఒక్కరూ వారి వారి మాటల్లో వివరించారు ఇలాంటి సందర్భం ఇలాంటి స్టేజి హోదా గౌరవం అందరికీ రాదు. ఆ గౌరవాన్ని పొందిన మన 'గిరి' జనం నుండి ఎదిగిన రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి స్థానం భూక్య రామ్ రెడ్డికి రావడం ఆ హోదా సంపాదించడం వారికే సాధ్య పడింది. తనను ఈ స్థాయికి రావడానికి వారి అమ్మకు నాన్నకు, కుటుంబ సభ్యులకు ముఖ్యంగా వారి సతీమణి విజయకు వారు ఎంతో రుణపడి ఉంటానని వారి మాటల్లో వారి హృదయం నుంచి వచ్చిన ఒక్కొక్క మాట ప్రతి ఒక్కరికి ఒక్కరిని ఆలోచింపజేసింది వారు అన్న మాటలకు కుటుంబ సభ్యులు ఆనంద భాష్పాలు రాల్చారు. అంటే మీరే అర్థం చేసుకోవచ్చు వారి ఆవేదన వారు పడ్డ శ్రమ అప్పటి నిర్బంధ కాలంలో పోలీసు ఉద్యోగం అంటే ఎంత భయం ఉండెనో ప్రతి ఒక్కరికి తెలుసు అట్లాంటి పోలీసు ఉద్యోగాన్ని ఎంచుకొని ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి తన గ్రామాన్ని తన తల్లిదండ్రులను కొన్ని సంవత్సరాలు దూరమై వారు ఒక్కొక్క మెట్టు ఎదిగి ఈ స్థాయిని దక్కించుకున్నారు. అందుకు ఎంత కమిట్మెంట్ ఉంటే ఎంత కమిట్మెంట్తో పని చేస్తే ఈ స్థాయి దక్కుతుందో వారి మాటల్లో వివరించారు. ప్రతి విద్యార్థి దశ నుండి ఎంత కమిట్మెంట్తో చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గుట్కా గంజాయి మరకద్రవ్యాలకు బానిసలు కాకుండా విద్యార్థి తల్లితండ్రుల ఆశీస్సులతో మంచి ప్రవర్తనతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన తల్లితండ్రుల పేరు మన గ్రామం పేరు జిల్లా లో రాష్ట్రంలో నిలపాలని వారు కోరారు.. ఇట్టి కార్యక్రమంలో గోర్ సిక్ వాడి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రాములు నాయక్ , రాజు నాయక్ హెచ్ఎం హరీష్ నాయక్ ,రాందాస్ నాయక్, రవిలాల్, హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు లాకావత్ మోతిలాల్, రామిరెడ్డి నాయక్ బానోత్ సంతోష్ నాయక్,కేపతి నాయక్ బంజారా అధ్యక్షులు భూక్య గజన్లాల్ నాయక్. వన్పల్లి ఎంపీటీసీ పద్మ సేవియా నాయక్ గర్జన టీచర్ అసోసియేషన్ శర్మ నాయక్ మదన్ నాయక్ డాక్టర్ అసోసియేషన్ నుండి ఆర్టీసీ నుండి పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి జిల్లాలో ఉన్న గిరిజన ఉద్యోగులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# ఎవరూ సెలవు పెట్టొద్దు..

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలతో జనం ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో సెలవులు పెట్టొద్దంటూ అధికారులను ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో అలర్ట్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. అవసరమైతే జనాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ప్రాణ నష్టం నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదురైతే ఫోన్ ద్వారా అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా సహాయక చర్యల్లో పాల్గొనాలంటూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజాప్రతినిధులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వరదలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకోవాలంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.





మహబూబాబాద్ జిల్లాలో ఇంటికన్నె-కేసముద్రం స్టేషన్ల మధ్య వరద ఉద్ధృతికి మట్టికొట్టుకుపోయి.. వేలాడుతున్న రైలు పట్టాలు